రాగం :

తాళం :

రచన :

సంగీతం :

గానం :

# 136. శ్రీ పురాణ ధాత్రికి

ప॥ శ్రీ పురాణ ధాత్రికీ మా పవిత్ర నేత్రికీ

భారతీయ మాతకిదే వందనం వందనం

శ్రీ పురాణ ధాత్రికీ మా పవిత్ర నేత్రికీ

భారతీయ మాతకిదే వందనం వందనం

శ్రీ పురాణ ధాత్రికీ మా పవిత్ర నేత్రికీ....

చ॥1 గురులకు నాగార్జున శంకరులకు మా వందనం

భక్తులకు సర్వకళా సతులకు వందనం

శ్రీ పురాణ ధాత్రికీ మా పవిత్ర నేత్రికీ....

చ॥2 పూజ్యనీయులైన త్యాగరాజులు, వాల్మీకులకు

దేశసేవకులకు తమదేశకులకు వందనం

శ్రీ పురాణ ధాత్రికీ మా పవిత్ర నేత్రికీ....

చ॥3 రామనామ జపశీలికి ఆ మహాతపశ్శాలికి

సబర్మతీ యతీంద్రునకు జాతిపితకు వందనం

శ్రీ పురాణ ధాత్రికీ మా పవిత్ర నేత్రికీ....

కర్మవీరులకు ఉజ్జ్వల కర్మములకు వందనం

యుగయుగాల అభ్యుదయ ప్రగతికి మా వందనం

శ్రీ పురాణ ధాత్రికీ మా పవిత్ర నేత్రికీ

భారతీయ మాతకిదే వందనం వందనం

శ్రీ పురాణ ధాత్రికీ మా పవిత్ర నేత్రికీ